

25న 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

ఈనెల 25న జిల్లా కేంద్రంలో 13 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు .ఇందులో భాగంగా 25 న మధ్యాహ్నం 12 గంటలకు పాలకొండ సమీపంలోని నూతన కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం ఒంటిగంటకు "జాతీయ ఓటరు దినోత్సవం" సందర్భంగా ఎన్నికల సంఘం రూపొందించిన "మైన్ భారత్ హూన్" అనే పాటను వినిపించారు.,మధ్యాహ్నం 1.10 నిమిషాలకు ప్రతిజ్ఞ ఉంటుందని ,అనంతరం ఓటర్లైన సీనియర్ సిటిజన్లకు సన్మానం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జూనియర్, సీనియర్ విభాగాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అక్కడే అవార్డులను సైతం పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు .

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- గండీడ్



మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామానికి చెందిన బుడగజంగం.చెంద్రప్ప అనారోగ్యంతో మంగళవారం మరణించారు.విషయాన్ని తెలుసు కున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తన బీఎంఆర్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుం బానికి తక్షణ సాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బీఎంఆర్ ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ ఇజాజ్ పాషా,ఈడిగి మహేందర్ గౌడ్, బంటు నరేష్,పి.రాములు,కేశవులు తదితరులు పాల్గొన్నారు.

కానరాని పెద్ద నోట్లు

- జాడ లేని రూ. 2 వేల నోట్లు
- బ్లాక్ మనీ నివారించేందుకే కొత్త కరెన్సీ
- జనా దన్ ఖాతాలో రూ. 15లక్షలేవి ?
- బ్యాంకులను ముంచిన నేరస్తులకు .. రెడ్ కార్పెట్లా.
- ఆధునికత కానరాదు ...టెక్నాలజీ ఊసెలేదు...
- కార్పొరేట్ కోమ్ము కాస్తున్నారు..



భారతదేశంలో కార్పొరేట్ శక్తుల దగ్గర నల్లధనం ఉంది. స్విస్ బ్యాంకులతోపాటు ఇతర దేశాలలో దీన్ని దాచుకున్నారు. ముఖ్యంగా ఉగ్రవాదుల చేతిలో డబ్బు నిల్వ ఉంది.బీజేపీ అధికారంలో వస్తే మూడు నెలల్లో నల్లధనాన్ని కక్కిస్తాం.తద్వారా ఒక్కో భారతీయుని ఖాతాలో 15 లక్షల డబ్బు జమ చేస్తాం అంటూ మోడీ ప్రగల్భాలు పలికారు. కేంద్రంలో అధికారం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న నల్లధనం వెనక్కి రాలేదు నయా పైసా భారతీయునీ ఖాతాలో జమ కాలేదు. ఇది మోడీ పారదర్శక పాలనకు నిదర్శనం.

నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశ చరిత్రలో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత పెద్ద నోట్ల రద్దు చేయడం ఎంతో సాహసోపేతమైన నిర్ణయమన్నారు. కార్పొరేట్ శక్తుల దగ్గర బ్లాక్ మనీ ఉన్నదని, విదేశాలకు తరలించారని చెప్పారు.పెద్ద నోట్లను రద్దు చేస్తే దాచుకున్న డబ్బుకు విలువ లేకుండా పోతుందని



బీజేపీ నమ్మకం. అందుకే విదేశాల నుంచి నల్ల డబ్బు తీసుకొని రావడానికి కొత్త కరెన్సీ ప్రవేశపెట్టారు. పాత రూ. 1000 రూపాయల నోట్లను వాపసు తీసుకొని కొత్త 2000 నోట్లను ప్రవేశపెట్టారు. మోడీ వెయ్యి నోట్లను రద్దుచేసి వాటి స్థానంలో 2000 నోట్లను తీసుకొచ్చారు.అయితే కార్పొరేట్ వ్యక్తులకు?2,000 నోట్లను దాచుకోవడం మరింత సులభమైంది. కార్పొరేట్ వ్యవస్థలు, డబ్బున్న బడా బాబులు, నాయకులు 2000 నోటును దాచేసుకొని బ్లాక్ చేసి మళ్లీ జాడ లేకుండా చేశారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బును తీసుకొచ్చి జన్‌దన్‌ఖాతాల్లో జమ చేస్తామని ఆరోజు ఇచ్చిన మాటను దాటవేశారు. నల్ల డబ్బు విదేశాల నుండి భారత్ లోకి తీసుకొని రాలేదు. పైగా బ్యాంకులను ముంచిన దొంగలకు రెడ్ కార్పెట్ వేశారు. ఈ దేశంలో అక్రమాలకు పాల్పడి డబ్బులు దాచిపెట్టిన ఉగ్రవాదుల ఉనికి లేకుండా చేయడానికి పెద్ద నోట్లను రద్దు చేశామన్నారు. దీంతో ఉగ్రవాదులు ఆర్థిక సమస్యలతో తమ కార్యకలాపాలను ఆపేస్తారు. ఇటువంటి ఆలోచనలతో పెద్ద నోటను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదు. ఒక్క నయా పైసా నల్లధనం తేలలేదు. కేంద్ర ప్రభుత్వం చెప్పిన ఏ ఒక్కటి రుజువు కాలేదు. అనేక అబద్ధాలైనా కేంద్ర ప్రభుత్వం చివరికి వాస్తవాలు నిరూపించడానికి బొక్క బోర్ల పడింది. ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో రద్దు చేసిన పెద్ద నోట్లపై విమర్శలు వెల్లువెత్తాయి. పెద్ద నోట్లను రద్దు ద్వారా మోడీ సాధించింది ఏమీ లేదు. పైగా లక్షలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు. దీంతో అనేక కంపెనీలు మూతపడ్డాయి. నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. అంతేకాక బడుగు బలహీన వర్గాలు ఆకలి కేకలతో అలమటించారు. పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత ఆదాని అంబానీ ఆస్తులు రెట్టింపుగా పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. అక్రమాలకు పాల్పడేవారు 2000 నోట్లను దాచుకోవడం సులభంగా మారింది.

సంపన్న వర్గాలకే మోడీ సానుకూలం

పేదల ప్రభుత్వమని బీజేపీ ఎంత నమ్మించినా సంపన్న వర్గాలకే అనుకూలమనే తేలిపోయింది. ముఖ్యంగా గుజరాత్ మార్వాడీలు మోడీ అధికారం చేపట్టాక ప్రపంచ దిగ్గజాలుగా మారారు. సంపన్న వర్గాలలో మన దేశం లో నెంబర్ టుగా ఉన్నారు. ఈ దేశంలో అక్రమాస్తులను సంపాదించుకొని పన్నులు ఎగ్గొట్టి ఇతర దేశాలకు పారిపోతున్న మోడీ ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా కేంద్రం ప్రజా పరిపాలన విధానాల్లో మార్పులు రావాలి. తెచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే మునుముందు మోడీ పాలనకు చామరగీతం పాడుతామని పలు సంఘాల నాయకులు తెలిపారు.

'ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులివ్వాలి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తున్న వాచర్లకు పెండింగ్ కూలీ డబ్బులు ఇవ్వాలని గత నాలుగు నెలల నుండి మెట్లకు పారితోషికం ఇవ్వలేదని తెలంగాణ వ్యవసాయ. కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఓబులాయపల్లి, కోటకద్ర ,గ్రామాలల్లో ఉపాధి కూలీలతో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కూలీలతో ఆయన మాట్లాడుతూ కూలీలు పనిచేస్తున్న వారికి డబ్బులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు ఎన్ఐసి పరిధిలోకి చట్టం వెళ్లిన తర్వాత మరింత ఆలస్యంగా కూలీలకు కూలి డబ్బులు వస్తున్నాయని మండిపడ్డారు. రెండు పూటల ఫోటో విధానాన్ని తీసుకువచ్చి తమకు ఇబ్బంది కలుగుతుంది వారి దగ్గర కూలీలు వాపోతున్నారన్నారు. తక్షణమే పెండింగ్ డబ్బులు విడుదల చేసి కూలి రేటు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ రక్షణ కొరకు కనీస వేతనాలు అమలు కొరకు తమ సంఘం ఎన్నో పోరాటాలు కారు జయాలు సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాపురం హనుమంతు, సహాయ కార్యదర్శి ఈట భగవంతు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్సు పాసులందజేత

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షే మానికి పెద్ద పీట వేస్తుందని నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్ పేర్కొన్నారు. మంగళ వారం ఆయన కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో వికలాంగులకు ఉచిత బస్ పాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50శాతం రాయితీపై రాష్ట్రంలో ఎక్కడైనా తిరిగే విధంగా బస్సు పాసులను అందజేసిందని పేర్కొన్నారు . ప్రభుత్వం 50శాతం రాయితీ బస్సు పాసులు కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీ ఆర్టీసీకి చెల్లించవలసిన 50 రూపాయల రుసుము గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వికలాంగులకు భారం అవుతుందని జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్ పేర్కొన్నారు. బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని 1000 మంది వికలాంగులకు ఉచిత బస్ పాసులు అందజేసేందుకు 50 వేల రూపాయలను ఆర్టీసీకి చెల్లించే విధంగా కార్యాచరణ రూపొందించామని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్ హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శంకర్ నాయక్, సీనియర్ స్వేరో కాటిక రామస్వామి, పోనుగిటి రవీందర్ రావు,ఆర్టీసీ డీఎం శ్రీకాంత్,సేఫ్టీ రవీందర్,పియర్పి ఈ శంకర్, యస్‌డిఐ ఆర్పీ నాయక్, మల్లయ్య,యాదయ్య, ఎస్ఎం రాములు,తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని బోడగుట్ట తాండకు చెందిన నేనావత్ తావుర్యా నాయక్(73) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతా పం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించిన యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యనాయక్, మోహన్ దాస్, మాథుర్య నాయక్, ప్రవీణ్, బాలు, సంతోష్, రమేష్, దేవ్ సింగ్,నరేందర్, తాండవాసులు, నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లలందరినీ చదివించాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

బాల్యవాలను అరికట్టి ఆడపిల్లలందరినీ చదివించాలని హెచ్ఎం వసంత్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని, వేముల, మంగల్గడ్డ తాండ, లాక్య తండా, నాయకుని తండా, సింగందొడ్డి గ్రామపంచాయతీలలో బాలికలకు అవగాహన కల్పించారు. చదువుతారనే సమాజంలో మార్పు వస్తదని ప్రతి ఆడబిడ్డ కూడా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను చేయరాదని చిన్నతనంలో పెళ్లి చేస్తే ఆడపిల్లలు అనారోగ్యాలకు గురవుతారని అంగన్వాడి టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు అనంతరం అందరం చదువుకుంటామని బాలికల తోటి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇదమ్మా, రంగమ్మ ,లీలావతి ,మంజుల, చంద్రకళ ,ఉపాధ్యాయులు ,కవిత, రెనా, రవి, బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం

ప్రారంభం

నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఎండి రహమత్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, మెడికల్ సూపర్వైజర్ రాఘవేందర్ గౌడ్, సెక్రటరీ మంజుల, గ్రామస్తులు రమేష్ గౌడ్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

29న "తెలుగు సాహిత్య సౌరభం"

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఆజాదికా అమృతమహోత్సవాలలో భాగంగా ఉత్తరఅమెరికా తెలుగు సంఘం(తానా) ఈ నెల 29న అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "తెలుగు సాహిత్య సౌరభం" అంతర్జాతీయ అంతర్జాల సమా వేశంలో "మొగ్గలు"సాహిత్య ప్రక్రియపై విశిష్ట అతిథిగా ప్రసంగించేందుకు ప్రముఖ కవయిత్రి, పాలమూరు కవన వేదిక సమన్వ యకర్త బండారు సునీత కు అవకాశం లభించింది. ఈ మేరకు మంగళ వారం తానా నుండి సునీత ఆహ్వానం అందుకున్నారు. సాహితీలోకంలో మంచి పేరు సంపాదించిన "మొగ్గలు" ప్రకియను గురించి ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.ఈ సమావేశంలో లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలు పాల్గొనడం విశేషం. ప్రపంచ సాహిత్యవేదికపై 50 కి పైగా సాహిత్య ప్రక్రియలు ఒకే వేదికపై పరిచయం చేయడం ముందెన్నడూ జరగని ఒక విశేష కార్యక్రమం కాగా అందులో తనకు అవకాశం కల్పించినందుకు తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరికి, తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు తోటకూర ప్రసాద్‌కి, కన్వీనర్ చిగురుమళ్ల శ్రీనివాస్ గారికి బండారు సునీత కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమం మొత్తం అమెరికాకు చెందిన యూప్ టీవీ ఈటీవి భారత్, టివి ఆసియా తెలుగు, తెలుగు వన్ ఛానళ్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుందని తెలిపారు. బండారు సునీతకు ఈఅవకాశం లభించడం పట్ల పట్టణ ప్రముఖులు, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామ అభివృద్ధి గ్రామపంచాయతీ లక్ష్యం

నవ తెలంగాణ- మిడ్జిల్



గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా కుల మతాలకతీతంగా అన్ని వార్డులు అభివృద్ధి చేయడమే గ్రామపంచాయతీ యొక్క లక్ష్యమని సర్పంచ్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నాలుగు కాలనీలో సీసీ రోడ్ పనులకు బాధపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి వార్డు మెంబర్లతో కలిసి సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని అన్ని కాలనీ కడా సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా వార్డ మెంబర్లు, కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న నాయకులు కు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రవిగౌడ్, బంగారు ,పంచాయతీ కార్యదర్శి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని రెడ్డిపల్లి గేట్ నూతన పెట్రోల్ బంక్ సమీపంలో అదుపుతప్పి ఆటో బోల్తాపడిన సంఘటన చోటుచేసుకుంది. అంచన్ పల్లి నుండి కోస్గి వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్నఅంచన్ పల్లి గ్రామానికి చెందిన మహిళకు స్వల్ప గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థానికులు తరలించారు.

26 నుంచి పగిడ్యాల్ కృష్ణబ్రహ్మేంద్రస్వామి జాతర

నవతెలంగాణ- గండీడ్

పగిడ్యాల్ కృష్ణబ్రహ్మేంద్ర స్వామి జాతర ఈనెల 26 నుంచి నిర్వహిస్తున్నట్లు వంశపారంపర్య వ్యవస్థాపక ధర్మకర్త వెంకట రాములు తెలిపారు. 26 సాయంత్రం పల్లకి సేవ, 27న అఖండ భజన తదుపరి నందికోల సేవ, 28న సాధు పూజ,పాదుక సేవ, గంగా స్నానం రాత్రి 9 గంటలకు స్వామివారి డోలారోహణ కార్యక్రమం ఉంటుందన్నారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.

మురుగు కాల్వ పనులు ప్రారంభం

నవతెలంగాణ- హన్వాడ



మండల కేంద్రంలోని మురుగు కాలువ పనులను ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి స్థానిక సర్పంచ్ రేవతి సత్యం ఉప సర్పంచ్ మంగళవారం గంగపురి ప్రారంభించారు. మూడో వార్డులో వర్షాకాలంలో వర్షపు నీరు ఇండ్లో నుండి వచ్చే నీటిని ఈ కాల్వ ద్వారా వెళ్లేందుకు జెడ్పిటిసి నిధుల నుండి 5 లక్షల రూపాయలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తాం : కలెక్టర్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

చట్టాలను సమర్థవంతంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసు అమ్మాయిలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్తగా ఉండడమే కాక ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.అమ్మాయిలను ప్రలోభ పెట్టే వారి పట్ల జాగ్రత్తగా ఉండే విషయమై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. యుక్త వయసు అమ్మాయిలకు విద్య ,పౌష్టిక విలువలతో కూడిన ఆహారం, భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలకు విద్యలో భాగంగా జిల్లాలో ప్రతి మండలంలో కేజీబీవీ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను కూడా నెలకొల్పినట్లు తెలిపారు. ఆర్ బి ఎస్ కే ద్వారా ప్రతి బాలికను పాఠశాల, కళాశాలలో వైద్య పరీక్షలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అమ్మాయిలు, మహిళల భద్రత లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా "షీ టీమ్స్" పనిచేస్తున్నాయని, దీని ద్వారా మహిళల పట్ల వేధింపులు లేకుండా చూస్తున్నామని, అంతేకాకుండా పనిచేసే చోట మహిళా ఉద్యోగులను వేధింపులకు గురి చేయకుండా కమిటీలు వేసామని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కూడా ఈ కమిటీలు పనిచేస్తున్నాయని ఆయన వెల్లడించారు. బాలికలకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా ఆహారభద్రత కార్డు కలిగి ఉన్నవారికి ఉచిత బియ్యాన్ని అందిస్తున్నామని, అంతేకాకుండా అంగన్వాడి ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, ప్రతిరోజు గుడ్లు, బాలామృతం వంటివి అందజేస్తున్నామని, ఎక్కడైనా సమస్య వస్తే అప్పటికప్పుడే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అమ్మాయిలు ఎట్టి పరిస్థితులలో ఎలాంటి ప్రేరణలకు గురికావద్దని, ప్రలోభాలకు గురికాకుండా విద్యా సంస్థల యాజమాన్యాలు కూడా ఎప్పటికప్పుడు అమ్మాయిలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయటంతో పాటు, తల్లిదండ్రులు, అమ్మాయిలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంల లో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని జరీన బేగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నయుముద్దీన్, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ భాస్కర్ నాయక్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ నటరాజ్, జిసిడిఓ పల్లవి, ఎన్‌సిడిపిపి ఓ సంధ్యారాణి తదితరులు మాట్లాడారు

వెంకటాద్రి వెంచర్ ప్లాట్ల యజమానులకు ఎమ్మెల్యే భరోసా

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్



వెంకటాద్రి వెంచర్ ప్లాట్ల యజమానులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మాచారం శివారులో గల వెంకటాద్రి వెంచర్లో సుమారు 1000 ప్లాట్లకు పైగా అక్రమంగా చదును చేసి వ్యవసాయ భూమిగా రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం తెలిసిందే. దీనితో గత మూడు రోజులుగా బాధితులు ఆందోళన చేస్తున్నారు, అయితే ఈ ఆక్రమణకు పాల్పడింది టిఆర్ఎస్ నాయకులు అని సోమవారం టీపీసీసీ కార్యదర్శి అనిరుద్ రెడ్డితో కలిసి బాధితులు తహసీల్దార్ ఆఫీస్ ని ముట్టడించి మా ప్లాట్లు పోవడానికి కారణం టిఆర్ఎస్ నాయకులు అని ఆందోళన చేయడంతో నేడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెంకటాద్రి నగర్ లో ఉన్న ప్రతి ఒక్క ప్లాటు యజమానికి ఏలాంటి అన్యాయం జరగదు అలాగే జడ్చర్ల నియోజకవర్గంలో ఎక్కడైనా సరే సామాన్యుడికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానన్నారు, మాచారం శివారులో గల సర్వేనెంబర్ 41, 42 ,43, లో గల ప్లాట్లను తమ పార్టీకి చెందిన టీఆర్ఎస్ నాయకులు చేయలేదన్నారు. చేయలేదని ఒకవేళ వారే చేశారని నిరూపిస్తే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వెంకటాద్రి నగర్ వెంచర్ను 30 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిందని తమ ప్రభుత్వం వచ్చాక చేసింది కాదని గతంలో ఏమైనా తప్పులు జరిగి ఉంటే దానిని చట్టపరంగా, రెవెన్యూ పరంగా సరిచేసి ప్రతి ఒక్క ప్లాట్ యజమానికి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు, కాబట్టి బాధితులు ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దు, ధైర్యంగా ఉండాలన్నారు, అక్రమంగా ప్లాట్లను చదును చేసిన వారిపైన క్రిమినల్ కేసులు పెట్టాలని స్థానిక సిఐకి కూడా చెప్పారు. ప్లాట్ల యజమానులకు ఏ విధంగా ఎలాంటి నష్టం జరగకుండా నూటికి నూరు శాతం నేను ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసు కుంటానని మీడియా ముఖంగా తెలిపారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



విద్యార్థుల చదువులు ప్రోత్సహించడం సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం ఎస్ఎఫ్ఐ లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అంబేద్కర్ కళాభవనంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రం లో ఈ నెల 8వ తేదీన నిర్వహించిన పది టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన వారికి ఈరోజు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య, సుశ్రుత ప్రజా వైద్యశాల గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిభ, వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి మాట్లా డుతూ, రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పది టాలెంట్ టెస్ట్ రాయడానికి ఇష్టపడతారని అన్నారు. ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ విద్యార్థులో ఉంటే సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు. పదవ తరగతి టాలెంట్ టెస్ట్ తో పాటు మోడల్ ఎంసెట్ మోడల్, నీట్ పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల కోసం పనిచేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాదు అన్ని రంగాల్లో ముందుండాలని వారు తెలిపారు. జిల్లాలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 5873 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారని అన్నారు. జిల్లా మొదటి బహుమతి పంచవటి హైస్కూల్ 10,000 షీల్డ్), రెండవ బహుమతి రిషి స్కూల్ 5000 షీల్డ్, 3వబహుమతి అపెక్స్ సెంట్రల్ స్కూల్ 3000 షీల్డ్, ప్రతి పాఠశాలకు మొదటి,రెండవ బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ నాయకులు భరత్,ఈశ్వర్, నందు, రమాదేవి, మనీషా ,శ్రీనాథ్.రాము,బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడిగా సత్యనారాయణ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన సత్యనారాయణ రెడ్డి రెండవసారి ఎన్నికైనట్లు తెలంగాణ కాంట్రాక్టు వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి సురేష్ తెలిపారు.హైదరాబాద్ నగరంలోని హిమాయత్ నగర్ ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర నాలుగవ మహాసభ నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ సమక్షంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన సత్యనారాయణ రెడ్డి తిరిగి రెండవసారి రాష్ట్ర అధ్యక్షులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఇదే మహాసభలలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన యం.మధుసూదన్ రెడ్డిని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహాసభలో రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక పట్ల జిల్లా ప్రముఖులు,మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, కాంట్రాక్ట్ వర్కర్స్ నేతలు, వైద్య సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



మంత్రి నిరంజన్‌రెడ్డికి తప్పిన ప్రమాదం

నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఉదయం త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. నారాయణపేట జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటనకు వెళ్తుండగా అమరచింత దాటిన తర్వాత జక్లేర్ సమీపంలో చెరువు కట్టపైకి వెళ్తున్న వరి కోత మిషన్ అదుపుతప్పి వెనక్కి వచ్చిందని మంత్రి పీఏ సందీప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అదే సమయంలో అటు వెళ్తున్న మంత్రి వాహనం మీదకు వచ్చిందని తెలిపారు. డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. మంత్రి ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం చివరి సీటు చిన్న అద్దం పగిలిందని పేర్కొన్నారు. వరి కోత మిషన్ డ్రైవర్ పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి వరి కోత మిషన్‌ను అక్కడి నుంచి పంపించడంతో పాటు ఆయన్ని ఎలాంటి ఇబ్బంది పెట్టవద్దని పోలీసులను ఆదేశించి నారాయణపేట పర్యటనకు బయలుదేరినట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



వనపర్తి : సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళ వారం అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో లబ్దిదారులు వనపర్తి వల్లభ్ నగర్ కృష్ణవేణికి రూ.65 వేలు, కాశీంనగర్ నాగమ్మ తండా జములమ్మకు రూ.30 వేల చెక్కులను మంత్రి అందజేశారు.

లింగ వివక్షతను నిర్మూలించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్‌రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

లింగ వివక్షతను నిర్మూలించి, బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యంగుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "జాతీయ బాలికల దినోత్సవం" వేడుకలకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని అన్నారు. బాలికలు చదువుకున్నట్లయితే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. అనంతరం బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. బాలిక విద్యపై వాల్ పోస్టర్లను విడుదల చేశారు.సంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, పటిష్టం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఆత్మవిశ్వాసంతో బాలికలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని, తల్లిదండ్రులు బాలురను, బాలికలను సమానంగా పెంచే దృక్పథం రావాలని ఆకాంక్షించారు. భ్రూణ హత్యలు, బాల్యవివాహాలు, బాల కార్మిక నిర్మూలన, పిండనిర్ధారణా పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారిని కాశీ క్రాంతి మాట్లాడుతూ బాలికల చదువు, ఆరోగ్యం, పోషణ ప్రాముఖ్యతను ప్రోత్సహించడం కొరకు "జాతీయ బాలిక దినోత్సవం"ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆడపిల్లలు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరిం చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కాశీ క్రాంతి, సి డబ్ల్యూ సి చైర్మన్ అలివేలమ్మ, జడ్పిటిసి రాజేంద్రప్రసాద్, వెంకట్రామమ్మ చైల్డ్ లైన్ డైరెక్టర్, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం



కొత్తకోట : కొత్తకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ సుకేసిని విశ్వేశ్వర్, వైస్ చైర్మన్ జయమ్మ, కౌన్సిలర్ సంధ్య, కో ఆప్షన్ సభ్యులు మిషేక్, సుజాత అద్వాని శీను,టీఆర్ఎస్ మండల మహిళాఅధ్యక్షులు నిర్మల, మార్కెట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



వనపర్తి రూరల్ : అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు చేసి, నేరానికి వినియోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కే అపూర్వరావు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నిందితులు రాజు శంకర్ కాలే, విజయ్ రామ కాలే , గణపతి శివజి కాలే ,సం జీప్ ఉమ్మాజీ పవర్, సయ్యుమ్ సలీం, మహారాష్ట్ర సోలాపూర్ జిల్లాకు చెందిన అడమ్ గా ప్ హు గ్ది ప్రాంతానికి చెందిన పార్థీ తెగ ముఠా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేరళ రాష్ట్రాలయందు జాతీయ రహదారి 44 పక్కన చిన్న పట్టణాలలో వ్యాపార సముదాయాల వద్ద అర్ధరాత్రి వేళ మూసి ఉంచిన షట్టర్ను రాడ్ల ద్వారా తెరిచి కౌంటర్లో ఉన్న డబ్బులను విలువైన వస్తువులను దొంగిలించేవారని తెలిపారని పేర్కొన్నారు. ఉదయం పూట రాజు భార్య సక్కుబాయి కూతురు లక్ష్మి మరదలు కుటుంబంలో ఒక ప్రైవేటు వాహనంలో విహారయాత్రలకు కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వెళ్లేవిధంగా ఎవరికి అనుమానం రాకుండా పథకం ప్రకారం నేరానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిఎస్పీ షాకీర్ హుస్సేన్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ నివాస చారి ,ఎస్సై రిషికేష్ పెబ్బేర్ పీఎస్ రామస్వామి , కానిస్టేబుల్ శ్రీనివాస్ తిరుపతి రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ నరసింహారెడ్డి ,మురళి , గోవిందు , మురళి డ్రైవర్ మల్లికార్జున్ కలిసి పెబ్బేరులో తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో పోలీసులకు అనుమానం వచ్చి విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి : వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు జెడ్పీ వైస్ చైర్మన్ గుంప్రాతి వామన్‌గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, డీఈ రాగరి సత్యనారాయణగౌడ్,వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ముద్ర మీడియా ఎండీ, జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు మధుగౌడ్, వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌడసంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్, ఉపాధ్యక్షులు నాగవరం వెంకటేష్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, రవీందర్ గౌడ్, కాటమొని కృష్ణ గౌడ్, జిల్లా రిపోర్టర్ అమరేందర్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు సదానంద గౌడ్, మన్మధయ గౌడ్, గౌరవ సలహాదారులు ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కల నరేందర్ గౌడ్ , స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజ్ గౌడ్, మీడియా కన్వీనర్ పురేందర్ గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ గౌడ్, గౌరవ సలహాదారులు మనిగిళ్ళ శేఖర్ గౌడ్ , పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు వినోద్ గౌడు, పెబ్బేరు మండలం గౌడ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ , శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ఘనపూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు గోదా ఆంజనేయులు గౌడ్, షాపూర్ సర్పంచి బాల ఆంజనేయులు గౌడ్, పెద్దమందడి ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు గౌడ్, వనపర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతయ్య గౌడ్, వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ , కొత్తకోట తిరుపతయ్య గౌడ్, ఆనంద్ వనపర్తి పట్టణ మీడియా కన్వీనర్ శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదాలకు నిలయంగా రోడ్డు

- గోతులమయంగా రహదారి
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో వాహనదారులు

నవతెలంగాణ, ఆత్మకూర్

మండలంలోని ఆత్మకూరు నుంచి రేచింతల వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో వాహ నాల రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది.నియోజకవర్గానికి చివరి మండలం చివరి గ్రామాలు కావడంతో ఆ గ్రామాలకు రోడ్డు సౌకర్యం సక్రమంగా లేక ఆయా గ్రామాల ప్రజలు , విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గతంలో ఆత్మకూరు పెబ్బేర్ సెటిల్ బస్సులు తిరిగేవి అయితే గత వర్షాకాలంలో పెబ్బేరు-రేచింతల మధ్య ఉన్న ఊక చెట్టు వాగుపై తాత్కాలిక బ్రిడ్జి స్వల్పంగా దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో బస్సులు లేక ఆ ప్రాంతంలోని దాదాపు ఏడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ఆత్మకూరు నుంచి రేచింతల వరకు 25 కిలోమీటర్ల రోడ్డు ఉన్నది. అయితే శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు పది కిలోమీటర్లు కొంతమేరకు మెరుగ్గా ఉన్న అక్కడి నుంచి ఆరే పల్లి, కతేపల్లి , తూంపల్లి వీరరాఘవపురం మధ్యలో రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలు, గుంతలు మారి ప్రమాద భరితంగా మారింది. ద్విచక్ర వాహనదారులు సైతం ప్రమాదాల బారిన పడ్డ సంఘటనలు లేకపోలేదు. తాత్కాలికంగా కనీసం గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. రేచింతల గ్రామంలో కేవలం ఏడవ తరగతి వరకు మాత్రమే ఉన్నది ఆ ప్రాంత విద్యార్థులకు పై చదువులకు ఆరేపల్లెకి రావాల్సిందే. అయితే బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. అలాగే డిగ్రీ వివిధ వృత్తి విద్యా పారా మెడికల్ కోర్సులకు ఆత్మకూరుకు రావాల్సిందే. ప్రస్తుత బస్సు మాత్రం ఉదయం,సాయంత్రం వేళల్లో మాత్రమే నడిపిస్తుండటంతో విద్యార్థులకు సరిపడక ప్రజల ప్రయాణానికి ప్రాణ సంకటంగా మారింది. ఆయా గ్రామాలలోని ప్రజల ఆత్మకూర్ రావాలంటే ఆటోలు కూడా అంతంత మాత్రమే. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో బస్సులు ఎక్కువగా నడిపించడంలేదని అధికారులు పేర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత రోడ్డు పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినట్లు రేచింతల సర్పంచు సరోజ రాఘవేందర్ పేర్కొన్నారు. అయితే ప్రతిపాదన చేశామని టెండర్ ప్రక్రియ కూడా కొనసాగిందని



ఎమ్మెల్యే తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తిచేసి పెబ్బేరు ఆత్మకూరు సెటిల్ బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకోని ఆయా గ్రామాల ప్రజల, వాహనదారుల ఇబ్బందులు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి



నవతెలంగాణ - ఆత్మకూర్

రాష్ట్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం మద్దతుగా పోటీలో నిల్చిన అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇక్కడికి రావడం జరిగిందని తెలుపుతూ నేను గతంలో కూడా ఎమ్మెల్సీ అభ్యర్థులు నిలబడిన రెండో స్థానంలో నిలిచానని ప్రస్తుతం,ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే తనను గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రచారంలో బాగంగా అనేక పాఠశాలలు, కళాశాలలో చూస్తూ వస్తున్నానని చాలా వరకు సమస్యలు కనిపిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మూడు జిల్లాలు ఎమ్మెల్సీ ఓటర్లు 29,300 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పీఆర్సీ ఒకేసారి ఇచ్చేవారు ప్రస్తుతం వాయిదా పద్ధతిలో ఇస్తున్నా అవి కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. అందులో కొత్త పీఆర్సీ ప్రశ్నార్థకమేనన్నారు. రాష్ట్రంలో 536 మండలాలకు కేవలం 18 మంది ఎంఈఓలే ఉన్నారు. ఎంఈఓలకు ప్రమోషన్ ఇస్తే ఆ ఖాళీలను స్కూల్ అసిస్టెంట్లు ఖాళీ ఏర్పడే అవకాశం ఉంది, ఆ ఖాళీలను ఎస్జీటీలకు అవకాశం కలిగే అవకాశం ఉందన్నారు.కేజీబీవీలలో వార్డెన్లను నియమించాలని, కేర్ టేకర్ ను నియ మించాలని, రాష్ట్రంలో దాదాపు ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో 6500 సింగిల్ టీచర్లకు గల పాఠశాలలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు కరుణ ,జిల్లా అధ్యక్షులు అమరేందర్, జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, భాస్కర్ సింగ్ ,ఉమాశంకర్ ,సుభాష్, శ్రీనివాసులు, బాలరాజు, రఘు, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ - పాన్‌గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో బాల్య నాయక్ అధ్యక్షతన పాన్‌గల్ సీపీఎం మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో 43వేల మంది రైతులు బలయ్యారని గురుచేశారు. రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకువచ్చి వారి హక్కులను కాల రాస్తుందని విమర్శించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని దేశవ్యాప్తంగా భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో వేలాదిమంది రైతుల ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.కార్పొరేటర్ శక్తులకు అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పోడు భూముల సమస్యలను కేంద్ర ప్రభుత్వాలు వెంటనే హక్కు పత్రం ఇవ్వాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాన్‌గల్ మండలంలో అనేక గ్రామాల్లో సర్వే నిర్వహించి సర్వే ఆధారంగానే మండల కార్యాలయంలో ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ఫిబ్రవరి 20న వేలాది మందితో ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీపీఎం చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు ఉద్యమాల వైపు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కే వెంకటయ్య , ఎం వెంకటయ్య , ఆంజనేయులు , భగత్, జములయ్య , భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ - వీపనగండ్ల

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈవో శ్రావణ్‌కుమార్ సూచించారు. మండలంలోని గోవర్ధ నగిరి జెడ్పీహెచ్ఎస్‌లో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా ల్లో ఉండే ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలతో పాటు కంటి ఆపరేషన్లు కూడా ప్రభుత్వం చేయించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో 18 సంవత్సరాలు పైబడిన వారందరూ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆయన వెంబడి మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ , ఎంపీడీవో కథలప్ప , ఎంపీఓ బద్రీనాథ్ ,పంచాయతీ కార్యదర్శి రాజునాయక్ , వైద్య సిబ్బంది , ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకంగా పండ్ల పంపిణీ

పెబ్బేరు : పురపాలక కేంద్రంలో కంటివెలుగు కార్యక్రమానికి వచ్చిన వారికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి ప్రోత్సాహకంగా పండ్లను పంపిణీ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ యాష్మిన్ బాషా ఆదేశానుసారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



ఆత్మకూరులో

చేపట్టిన ఉచిత కంటివెలుగు సెంటర్ 2 వ వార్డ్ లోని అంగన్వాడీ కేంద్రం దగ్గర ప్రారంభించిన మున్సిపల్ చైర్- పర్సన్ అనంతరం కంటి పరీక్షలు చేసుకున్న కాలనీ వాసులకు ప్రోత్సాహకంగా వారికి పండ్లను అందజేశారు.2 వ వార్డ్ అంగన్వాడీ కేంద్రం దగ్గర నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని కాలనీ ప్రజలు ప్రతిఒక్కరూ వినియోగించుకోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని పెన్నిచర్ల, ఆమంచిత మండలంలోని సింగంపేట గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ పరిశీలించారు. అవసరం



కొత్తకోటలో కంటివెలుగు

ఉన్నవారికి కంటిఅద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సూపర్వైజర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మిరాసిపల్లిలో 'కంటివెలుగు'

కొత్తకోట: మండలంలోని మిరాసిపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మండల రైతు సంఘం అధ్యక్షులు గిన్నే కొండారెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు వాసుదేవారెడ్డి, సర్పంచులు ,కృష్ణయ్య ఆకుల శ్రీనివాసులు, నాయకులు గాడీల ప్రశాంత్, జీవన్ గౌడ్ ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా జములమ్మ ఉత్సవాలు

అమరచింత : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో వైభవంగా జములమ్మ ఉత్సవాలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పొట్టేళ్ళ, కోళ్లను బలిచ్చి కొత్త కుండలో అన్నం వండి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమతమ మొక్కులు చెల్లించుకున్నారు.ఏటా జములమ్మ ఉత్సవాలు చూడ రులను కనువిందు చేస్తుందని ఇక్కడికి దర్శనం కోసం వచ్చే భక్తులు పేర్కొంటున్నారు. కోరిన కోరికలు తీర్చే దేవత జమ్ములమ్మ దేవత అని భక్తుల విశ్వాసం. ఈ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణంగౌడ్, కౌన్సిలర్ లావణ్య , ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యాసంగి పంటల పరిశీలన

పెబ్బేరు :మండలంలోని జనంపల్లి గ్రామంలో యాసంగిలో సాగు చేసిన వరి, మిను ము పంటలను వ్యవసాయ అధికారి చంద్రమౌళి పరిశీలించారు. వరి పంటను ఈ యాసంగిలో ఎక్కువగా వరి నాటుకు బదులుగా వెదజల్లే(అలకడం) పద్ధతిలోనూ,డ్రమ్ సీడర్ విధానంలో ఎక్కువగా సాగు చేస్తున్నారని తెలిపారు. వరి పంటకు సిఫాసు చేసిన మోతాదులలో ఎరువులను వేసుకోవాలని రైతులకు సూచించారు. వరిపంటలో ముగి పురుగు నివారణకు గుళికలు ఎకరాకు 8 కేజీలు లేదా కార్బో ఫ్యూరాన్ 3జీ పది కేజీలను ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు. యాసంగి వరి,మినుముల నమోదు కార్యక్ర మం మండల



వ్యవసా య అధికారి గ్రామ స్థాయిలో పరిశీలించారు. మినుము పంటల రసంపీల్చు పురుగుల నివారణకు డయా ఫెంథి యురాన్, బైఫెంత్రిన్‌లను పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్రమౌళి, ఏఈఓ నరేష్, రైతులుగొల్లచెన్నయ్య, రాముడు, ఆంజనేయులు , భాగ్యమ్మ పాల్గొన్నారు.

వివక్ష వీడితేనే మెరుగైన సమాజం

- అదనపు జూనియర్ సివిల్ జడ్జీ రవికుమార్



నవ తెలంగాణ - వనపర్తి

బాలికలపై వివక్ష వీడితేనే మెరుగైన సమాజం ఏర్పరచగలుగుతామని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ బీ రవి కుమార్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధ వారం వనపర్తి పట్టణంలోని రాకొట్స్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థు లకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూమారుతున్న సమాజా నికి అనుగుణంగా పిల్లలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని అంకిత భావంతో ముందుకు సాగితే విజయం సాధిస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ అనిత, సిబ్బంది రాదామణి రాము, రాధిక, తిరుపతయ్య, అల్లన్న, న్యాయవాదులు డి కృష్ణయ్య, ఉత్తరయ్య త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఈఓ

వీపనగండ్ల : మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండలంలోని కల్వరాళ్ల, గోవర్ధనగిరి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ సందర్శించి విద్యార్థులసామర్థ్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహ కులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భారతి శ్రీనివాసులు , సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

వీపనగండ్ల : గత కొన్ని నెలల కిందట పైనుంచి పడి ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన బత్తుల కృష్ణయ్యను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి అభిలాష్ రావు మంగళవారం పరామర్శించారు. బాధితుడి యోగ క్షేమాలని అడిగి తెలుసుకున్నారు. మీకు, మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్‌కు చేయించుకోవాల సూచించారు. కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంబడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీసర్పంచ్ మాజీ సర్పంచ్, గోదాల బీరయ్య పాల్గొన్నారు

'రెగ్యులర్ వైద్యుడిని నియమించాలి'



అమరచింత : రెగ్యులర్ వైద్యుడిని నియమించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ వనపర్తి డివిజన్ నాయ కులు సీ రాజు, మండల కార్యదర్శి కే రాజన్నలు కోరారు. మంగళవారం దేశాయి మురళీధర్‌రెడ్డి ప్రభుత్వ ప్రైమరీహెల్త్ ఆసుపత్రిలో ఎంబీబీఎస్ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రంలో మంగళవారం ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్స రాలుగా కొనసాగుతున్న ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్(డీఎంఆర్) లో వైద్యుడిని నియమించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఆస్పత్రిలో 24 గంటల సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఫార్మసిస్టు నర్సులను సరిపడేటట్లు నియ మించాలన్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎల్ హెచ్ పీ డాక్టర్‌కి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సామెల్, మండల నాయకులు కురుమన్న, అంజనేయులు, మునెప్ప, భక్తరాజు, నాగరాజు, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ల విడుదల



ఆత్మకూరు : కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ రెగ్యులరైజేషన్‌పై ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక మాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ అరుణ్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సంబంధిం చిన పోస్టర్లను ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో చిన్నచింతకుంట మండలకేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వర్కర్స్‌ను కమబద్ధీకరించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాల యం జరిగే ధర్నాకి కేజీబీవీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జేఎస్ దేవదానం,కేజీబీవీ వర్కర్స్ యూనియన్ వర్కర్లు భాగ్యమ్మ, కాంతమ్మ, జయమ్మ ,పద్మమ్మ , సునీత, రామేశ్వరమ్మ ,శ్రీదేవి, రుఖ్ జాన పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

వనపర్తి రూరల్ : జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు ఫిబ్రవరి 11 నుంచి నిర్వహించనున్నట్లు డీఈవో రవీందర్ తెలిపారు. హాల్ టికెట్లను వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని కేటాయించిన పరీక్ష కేంద్రాలలో పరీక్షకు హాజరుకావాలని సూచించారు.ఈ పరీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభమై తిరిగి మధ్యాహ్నం రెండుగంటల నుంచి 4గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రాయింగ్‌లో లోయర్ గ్రేడ్, డ్రాయింగ్ హయ్యర్ గ్రేడ్ టైలరింగ్, అండ్ ఎంబ్రాయిడరీ, లోయర్ గ్రేడ్ టైలరింగ్ ఎంబ్రాయిడరీ హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు సంబంధించిన టైం టేబుల్ హాల్ టికెట్లు పొందుపరిచినట్లు తెలిపారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 25 జనవరి 2023



డబుల్ బెడ్ ద్రూం ఇండ్లకు తాగునీటి సౌకర్యం



అచ్చంపేట : పట్టణం లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ పథకం నుండి త్రాగునీరు సౌకర్యం కల్పిస్తున్నారు. మంగళవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తాగునీటి పైపులైను పనులను ప్రారంభించారు. త్వరలోనే అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ ఆర్డీఓ పాండు నాయక్, మునిసిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఎంపీపీ శాంతాబాయి, డీఈ హేమలత, ఏఈలు మధుబాబు, సందీప్, బలరాం తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

బిజినపల్లి, తిమ్మాజిపేట మండల కేంద్రంలో నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పగడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిబిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన కంటి అద్దాలను అందజేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు కంటి పరీక్షలు నిర్వహించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉప వైద్యాధికారి వెంకట దాస్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి తాసిల్దార్ సరస్వతి ఎంపీడీవో కరుణశ్రీ వైద్య అధికారి స్వప్న ఉప సర్పంచ్ ఇబ్రహీం ఇతర అధికారులు ఉన్నారు.

కంటి వెలుగును పగడ్బందీగా అమలు పర్చాలి

- అదనపు కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్ర మాన్ని అధికారులు, సిబ్బంది ,ప్రజా ప్రతినిధులు పగడ్బందీగా అమలుపరచాలని అదనపు కలెక్టర్ మనుచౌదరి అన్నారు. మంగళవారం మండలంలోని బొప్పల్లిలోని కంటివెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ తమ కండ్లకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలను చైత న్యం చేసి కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కంటి సమస్యలు ఉన్న వారికి వెంటనే స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి మందులు, అద్దాలు అందజే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు ఇన్చార్జి డాక్టర్ ప్రదీప్‌కు మార్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజనంలో పురుగుల అన్నం నీళ్ల చారు..

- నిరసనకు దిగిన విద్యార్థులు

నవతెలంగాణ- కల్వకుర్తి

పట్టణంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అధ్వానంగా వడ్డిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ లోపం కారణంగా మధ్యాహ్న భోజనం నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో పురుగుల అన్నం నీళ్లచారు వడ్డించడంతో విద్యార్థులు భోజనం మానేసి నిరసనకు దిగారు. ఉడికి ఉడకని అన్నంతో పాటు నీళ్ల చారు తీసుకొచ్చి కళాశాల ఆవర ణలో ఉంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ఇదే మాదిరిన భోజనం వడ్డిస్తున్నారని ఈ విషయంపై ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు పోయిన ఆయన స్పందిక పోగా విద్యార్థులను బెదిరిస్తున్నారని వారు వాపోయా రు. ఈ విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాఠశాల వద్దకు చేరుకొని విద్యార్థులకు మద్దతు తెలిపారు. పురుగుల అన్నం నీళ్ల చారు వడ్డి స్తున్న మధ్యాహ్న భోజనం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణంలో ప్రభుత్వ స్థలాలను , రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేస్తున్న వ్యక్తుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ఫిర్యాదు చేశారు. బ్లాక్ నెంబర్ 3 , సర్వేనెంబర్ 279లో, కాలనీవాసుల సౌకర్యార్థం 1979 లేఅవుట్ లో 28 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఒక వ్యక్తి రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తులు నిర్మాణం చేశారని, కోర్టుకు తప్పుడు పత్రాలు చూపించారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ప్లాట్ నెంబరు 22 కు ఉత్తరాన 10. ఫీట్ల రోడ్డు ఉంది. సంబంధించిన డాక్యుమెంటులను హైకోర్టుకు సమర్పించినట్లు వారు పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం అక్కడ కొందరు వ్యక్తులు అక్రమంగా రోడ్డు ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదుపై స్పందించి కాలనీవాసులకు 28 ఫీట్ల రోడ్డును చూపించాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు అంతటి మల్లేష్, మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్, గోపాల్ రెడ్డి , కాశన్న యాదవ్ , వెంకట్ రెడ్డి, రామనాథం , కౌన్సిలర్ గౌరీశంకర్, మహబూబ్ అలి, ఖాదర్ ఉన్నారు.

నేడే మండల సర్వసభ సమావేశం

నవతెలంగాణ- తాడూర్

మండల కేంద్రంలోని బుధవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగమోహన్ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని నగరగడ్డ తండాకు చెందిన రాత్లావత్ ధోలి ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఇటీవల మృతి చెందారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన రూ. 5 వేల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దశరథ్ నాయక్ , లాలూనాయక్, బక్షా నాయక్, లోకిలాల్, వినోద్, శంకర్, లక్ష్మన్, గాయత్రి, నరేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీడీఎంకు రూ.25వేలు విరాళం

కల్వకుర్తి టౌన్: నియోజకవర్గంలో వికలాంగులకు రాయితీ బస్సుసౌకర్యం కల్పిం చేందుకుగాను ఆర్టీసీకి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ మం గళవారం రూ. 25 వేల విరాళం అందజేశారు. ఈ మేర కు డిపో మేనేజర్ శ్రీకాంత్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వికలాంగు డికి ప్రభుత్వం కల్పించిన రాయితీ ద్వారా బస్సు సౌకర్యం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి, మక్బూల్, వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

ఆర్టీసీ వారికి గ్రామస్తుల కృతజ్ఞతలు

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

నాగర్ కర్నూల్ డిపో బస్సును పెద్దకొత్తపల్లి వయా కొత్తయా పట్ల మరియు మారేడుమాన్ దిన్నే వరకు రాత్రి 9 గంటలకు చేరుకునే విధంగా డిపో మేనేజర్ వసతి కల్పించారు. బస్సు రాత్రి అక్కడనే బస చేసి ఉదయం 5 గంటలకు మారేడు మాన్‌దిన్నెలో బయలుదేరి కొత్తయాపట్ల, పెద్దకొత్తపల్లి మీ దుగా నాగర్ కర్నూల్ చేరే విధంగా బస్ సౌకర్యం కల్పించిన, నాగర్ కర్నూల్ బస్సు డిపో మేనేజర్కు సిబ్బందికి కొత్త యాపట్ల సర్పంచ్ బొల్లె దేవేందర్, ఉప సర్పంచ్ దండు మల్లయ్య, ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



- జెడ్పీచైర్పర్సన్ బీ శాంతాకుమారి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని జెడ్పీకార్యాలయంలో జెడ్పీచైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన ఆర్థిక, ప్రణాళిక, సాంఘిక సంక్షేమ, స్త్రీశిశు సంక్షేమస్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ.. జెడ్పీనిధుల నుంచి మంజూరైన పనుల ను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. అందుకు అధికారులు నిరంతరం వాటిపై దృష్టిసారించి నిర్మాణాలు సకాలంలోపూర్తి అయ్యేలా చూడాలని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే మిషన్‌భగీరథ ద్వారా సురక్షితమైన మంచినీటిని జిల్లా పరిధిలోని అన్నికుటుంబ సముదాయాలతోపాటు రైతువేదికలు, వైకుంఠ గ్రామాలు పాఠశాలలు, అంగన్వాడీలకు వందశాతం నీటిని అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, తిమ్మాజిపేట జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీశైలం, అనురాధ, జెడ్పీటీసీ చిట్టెమ్మ, జెడ్పీ కో-ఆప్షన్ నంబర్ అమిత్, డిప్యూటీసీవో భాగ్యలక్ష్మి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

నవతెలంగాణ - తెలకపల్లి

ఆడబిడ్డలకు రక్షణగా ఉండి ఎదగనిద్దామని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ అన్నారు. మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడు తూ రోజురోజుకు ఆడపిల్లల జనసంఖ్య తగ్గుతుందని ప్రస్తుతం బాలుర కంటే బాలికలు తక్కువగా ఉన్నారన్నారు. ఆడపిల్లల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భేటీ బచావో బేటి పడావో లాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారని వాటిని సద్వినియోగం చేసుకొని ఆడపిల్లల ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమావతి, రాణి, పద్మావతి, సుజాత, జయమ్మ అంగన్వాడీ ఉపాధ్యాయులు డి చంద్రకళ రాధ, బాలికలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో..

అచ్చంపేట : ఉప్పునుంతలలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడారు. బాలికలకు ఉన్న హక్కులను వివరించారు. సమాజంలో సగ భాగమైన బాలికలకు, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, వారికి అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలన్నారు. బాగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని బాలికలకు సూచించారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీఅండ్ పీజీసైన్స్ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో అంటూ వివిధ రకాల చిత్రపటాలను కళాశాలలో ప్రదర్శించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాలికలకు చదువు ఎంతో ముఖ్యమని చదు వుకుంటేనే భవిష్యత్ ఉంటుందని అన్నారు. అదేవిధంగా భారత భవితవ్యాన్ని నిర్ణయించే బాధ్యత బాలికల భుజాలపై ఉందని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల పరిధిలో హైకోర్టు ఆదేశాలమేరకు జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. అమ్మాయిలు తమ పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే వెంటనే పోలీస్ శాఖలేదా రెవెన్యూ శాఖ, ఉపాధ్యా యులకు సమాచారం తెలియజేసి ఇలాంటి బాల్యవివాహాలను అరికట్టడానికి తమవంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు ఉమాదేవి, వనిత, శైలజ, అనిత, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని,లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఏజిపి శ్యాం ప్రసాద్, న్యాయవాదులు రామచందర్, రాజశేఖర్, బంగారయ్యగౌడ్, జగదీశ్వర్, కేశవరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కోడేరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్వీకే పీడీ లక్ష్మణరావు, తాసిల్దార్ మల్లికార్జున్‌రావు హాజరై మాట్లాడారు.. సమాజంలో బాలికల అభ్యున్న తి కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాన్నారు. నేటికీ పల్లెటూర్లలో అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయని, అలాంటి వాటిని నిర్మూలించాల న్నారు. అలాగే బాలల అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మావతి, కో-ఆర్డినేటర్ విజయ, కళాశాల సిబ్బంది ఉన్నారు.

గట్టు : కేజీబీవీ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గట్టు గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి హాజరయ్యారు. బాలికా దినోత్సవం సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మా ట్లాడుతూ.. సమాజంలో అమ్మాయిలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందు ఉండాలని చక్కని చదువుతో అది సాధించవచ్చని విద్యార్థులకు ఆమె తెలియజేశారు మంచిగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు



కందనూలు:



అచ్చంపేటలో..



గట్టులో..

క్రీడలతో మానసిక ఉల్లాసం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు
- విజేతలకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ- తెలకపల్లి

క్రీడలతో మానసికోల్లాసం సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ మాధవరం హనుమంతరావు అన్నారు. మండలంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా 15రోజులపాటు జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలు బాబుజగ్జీవన్ రావ్ యూత్‌కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. పండుగలు మనసంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని పండుగ పర్వదినాలలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా క్రీడాకారులలో ఐక్యత ఏర్పడుతుందనిన్నారు. ఈ జిల్లాస్థాయి పోటీలలో మొత్తం 64టీంలు పాల్గొనగా మొదటి బహుమతి లింగాల మండలం శాయిన్‌పేట గెలుచుకోగా నగదు బహుమతి రూ. 30 వేలు గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు అందజేశారు. ద్వితీయ బహుమతి తెలకపల్లి మండలం అనంతసాగర్ గెలుచుకోగా రూ. 20వేలు ఎంపీపీ కొమ్ము మధు అందజేశారు. తృతీయ బహుమతి ఎంజేఆర్ టీం గెలుపొందగా రూ. 5 వేలను రైతుబంధు మండలాధ్యక్షుడు మాధవరెడ్డి అందజేశారు. అదేవిధంగా మంగళవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అధికారి మండల అభివృద్ధికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని సమన్వయంతో చేర వేసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీకొమ్ము మధుతోపాటు ఎంపీటీసీ ఆర్ రమేష్, ఉపసర్పంచ్ ఆర్ కృష్ణయ్య రైతుబంధు మండలాధ్యక్షుడు జి మాధవరెడ్డి వార్డు సభ్యులు సాయిరామ్, ఎంపీటీసీ ఆర్ రమేష్, తాసిల్దార్ కొమ్ము తబితారాణి, ఎంపీడీవో చెన్నమ్మ వ్యవసాయ అధికారి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి: మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులకు ఆటపోటీలు నిర్వహించారు. క్రీడలకు ముఖ్యఅతిథులుగా తాసిల్దార్ దామోదర్‌హాజరై క్రీడలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని విద్యతోపాటు క్రీడలు ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ ఆటపోటీలో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరామకృష్ణరావు, పీఈటీ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమగ్రమైన సీనియారిటీ జాబితా ప్రకటించాలి

- డీఈవోకు టీఎస్‌యూటీఎఫ్ వినతి

నవతెలంగాణ- అచ్చంపేట

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు ఈనెల 27 నుంచి షెడ్యూల్ విడుదలైనందున జిల్లాలోని ఉపాధ్యాయుల సమగ్రమైన సీనియారిటీ జాబితా తయారుచేసి ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ కృష్ణ, డాఎం శ్రీధర్ శర్మ డీఈవో మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. డీఎస్సీ రోస్టర్ పాయింట్ల ఆధారంగా జాబితా రూపొందించాలని, 317 జీవో అమలు సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఎన్నో తప్పుల తడకగా తయారు చేసిన సీనియారిటీ జాబితాతో చాలామంది ఉపాధ్యాయుల సీనియారిటీ తారుమారై ఇతర జిల్లాలకు కేటాయించబడి, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి కోర్టు తీర్పుల ద్వారా ఊరట చెందారని గుర్తు చేశారు. ఇలాంటి సమస్యలు పున రావృతం కాకుండా చూడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎ చిన్నయ్య, రాష్ట్ర ఆడిట్‌కమిటీ సభ్యుడు కె శంకర్, ఎం రమా దేవి, జిల్లా కో-శాధికారి జె బాల్ రాజులు తదితరులు ఉన్నారు.



మన ఊరు -మన బడి పాఠశాలను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మనఊరు -మనబడి పథకంలో నిర్మించిన మరికల్ పాఠశాలను మంగళవారం విద్యా శాఖ సర్వశిక్ష అభియాన్ అడిషనల్ డైరెక్టర్ వెంకట నరసమ్మ సందర్శించారు. డీఈవో గోవిందరాజులు పలు మండలాల విద్యాశాఖ అధికారులతో కలిసి ఆమె తిమ్మాజిపేట, మరికల్ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ. 50 లక్షలు, మనఊరు -మనబడి పథకంలో మరో రూ. 30 లక్షలతో పాఠశాల నిర్మించారు. పాఠశాలను పూర్తిచేశారు. కానీ రంగులు వేయడంలో ఆలస్యం ఎందుకు త్వరగా పూర్తి చేయాలని ఆమె ఏఈ రెడ్డప్పకు సూచించారు. ఇదివరకే రంగులు వేయమని సంబంధిత ఏజెన్సీకి అప్పగించామని త్వరలోనే నిర్మాణం పూర్తయిన పాఠశాలలకు రంగులు వేయిస్తామని ఏఈ సమాధానమిచ్చారు.



ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించు ర్యాలీ, ప్రతిజ్ఞా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆర్డీవో ఆర్. పాండునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ అనంతరం ఇతరత్రా కార్యక్రమాలు, ప్రతిజ్ఞ ఉంటాయని తెలిపారు.

ఘనంగా రథోత్సవం..

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మం గళవారం తెల్లవారుజామున రథోత్సవం అంగరంగ వైభవంగా హనుమాన్ నామస్మరణతో నిర్వహించారు. మంగళవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవానికి జెడ్పీ చైర్పర్సన్ శాంత కుమారి రవీందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీరోడ్లు, గార్డెన్, మరుగుదొడ్లు ప్రారంభించా రు. వకార్యక్రమంలో ఎంపీపీ రాధా, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ కలీంపాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, దేవాలయ పాలక మండలి సభ్యులు మట్టకలమ్మ తదితరులు పాల్గొన్నారు.



వృక్ష సంపదను కాపాడాలి



నవతెలంగాణ-కందనూలు

భూగోళంపై ఉన్న జీవరాశులు, వృక్ష సంపదను ప్రేమతో కాపాడినట్లైతే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మోతిరాం నాయక్, ఎస్పీ మనోహర్ అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో జిల్లా జంతు సంక్షేమ సంస్థ, పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జంతుసంక్షేమం పక్షోత్సవాల ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు.. భూగోళంపై వివిధ రకాలైన జంతువులు, పక్షులు, వృక్షాలు కొండలు, నదులు, సరస్సులు వృద్ధిచెందాయని, అన్నింటినీ కాపాడుకుంటేనే మానవులు జీవించగలరని అన్నారు. ప్రకృతికి భిన్నంగా ప్రవర్తించినట్లైతే ప్రకృతి వైపరీత్యాలకు కారణమై వివిధరకాలైన జీవజాలం కనుమరుగవుతాయని, ప్రకృతి సమతుల్యత కోల్పోయినప్పుడు మానవ మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రకృతిని జంతుజాలాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ రమేష్, అదనపు ఎస్పీ రామేశ్వర్, గ్రౌండ్‌వాటర్ డీఏవో వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ లక్ష్మప్ప, అనిల్ ప్రకాష్, డీఈవో గోవిందరాజులు, కృష్ణారెడ్డి, కురుమయ్య, పశుసంవర్ధకశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటలపోటీలు

నవ తెలంగాణ- బిజినేపల్లి

ఈ నెల 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని పాలెంలో వెంకటేశ్వరప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్‌పెబ్బేటి మల్లికార్జున్ ఆద్వర్యంలో విద్యార్థులకు విధరకాల ఆటల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, పరుగుపందెం,కోకో, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పుష్పాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గోవిందు లావణ్యలు హాజరై ఆటల పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్, ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థులతో మాట్లాడుతూ.. పాలెం డిగ్రీ కళాశాలలో కొన్నివేల మంది విద్యార్థులు చదువుకొని వివిధ రకాల హెూదాల్లో పనిచేస్తున్నారని, చాలా మంది ఉద్యోగ విరమణ పొందారని గుర్తు చేశారు. ఈ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం యాదగిరి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు జాతిఅభివృద్ధే దండోరాధ్యేయం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా బడుగుబలహీన వర్గాల ప్రజలు అట్టడుగు వర్గాల ప్రజలు నేటికీ అంబేద్కర్ కలలుగన్న దేశంలో బతకడం లేదని వారి హక్కులను వారు పొందడం లేదని నేటికీ బాంచన్ దొర అనే జీవితాన్ని గడుపుతున్నారని వారి లక్ష్యం సాధనకు అందరు చేయూతనివ్వాలని పోరాడే సమయం ఆసన్నమైందని అందరూ జాగృతి కావాలని తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు పిలుపునిచ్చారు. మండలంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాధాన్యత ఇచ్చి మన హక్కులను మన జీవిత శైలిని మార్చుకునేందుకు కృషి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ ఇంచార్జి మంతటి గోపి మాదిగ, జిల్లా నాయకులు నరసింహ, పరమేష్, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలివెళ్లిన కార్మిక సంఘ నాయకులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నేడు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం సమావేశాలకు అచ్చంపేట నుంచి ఆ సంఘ బాధ్యులు పెద్దఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లి హరిశ్చంద్ర, జిల్లా అధ్యక్షుడు మీసాల సీమోనులు మాట్లాడుతూ.. బీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, శ్రమశక్తి, మహామేస్త్రి అవార్డు గ్రహీత, కార్మికుల ఆశాజ్యోతి, అసంఘటిత కార్మికుల ఆణిముత్యం, శ్రామిక రాజ్యాన్ని కోరుకునే వ్యక్తి, మహాశక్త కామల్ల ఆయిలన్న ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. అచ్చంపేట పట్టణంలోని భవన నిర్మాణ రంగ కార్మికులు, మేస్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి



వంగూరు : ఈ నెల 27 నుండి 29 వరకు జరుగు వెంకటేశ్వర స్వామి బ్రహ్మో త్స వాలు విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేతుల మీదగా దేవస్థానం వాల్‌పోస్టర్ పత్రికలను సర్పంచ్ తారఆధ్వర్యంలో విడుద ల చేశారు. ఈ సందర్భంగా సల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27 శుక్రవారం 11 గంటలకు సత్యనారాయణస్వామి వ్రతం గణపతిపూజ 28న శ్రీ వెంక టేశ్వర అలివేలుమంగా పద్మావతికల్యాణం మధ్యాహ్నం అన్నదానం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని వారు కోరారు.

కంటివెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ- తాడూర్

కంటివైద్య శిబిరాన్ని ఆకస్మికంగా డిప్యూటీ జిల్లా అధికారి వెంకటదాసు తనిఖీ చేశారు. మంగళవారం మండలంలోని పంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన కంటివైద్య శిబిరాన్ని తనిఖీ చేసి మాట్లాడారు.. ప్రతి ఒక్కరికీ నేత్రాలు ప్రధానమైనవి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి ఇలాంటి లోటుపాట్లు లేకుండా మహోత్తమైన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, అభిరామ్, డాక్టర్ ఇస్మాయిల్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని మాచినోనిపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఎన్నో సంవత్సరాల నుండి మూతబడిన పాఠశాల తెరవడం చాలా సంతోషకరంగా ఉందని ఆ గ్రామ యువకుడు తెడ్లపల్లి రాజగోపాల్ రావు ముందుకొచ్చి విద్యార్థులు చదువుకోవడంకోసం రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికోసం యువత, దాతలు ముందుకు రావాలని ఎంపీటీసీ సభ్యులు సుగుణమ్మ అన్నారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి నాయ కులు రామస్వామి, వెంకటేష్, బాబు, రాజయ్య, సత్తయ్య, శ్రీను, చంద్రకళ, తానీషా, ఉపాధ్యాయులు భాస్కర్ రావు, సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు చెక్కు అందజేత



నవతెలంగాణ-గట్టు

మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన దివ్యంగులు భార్య భర్త వికలాంగురాలు నాగలక్ష్మి, కుందేటి హనుమంతులకు జీవనోపాధి నిమి త్తం కిరణం కొట్టు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నుంచి మంజూరైన 80శాతం సబ్సిడీతో రూ. లక్ష చెక్కును లబ్ధిదారులకు ఎంపీపీ విజయ్ కుమార్ అందించారు. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జీవనోపాధి సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంతంపల్లి సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మిట్టదొడ్డి సర్పంచ్ సెద్రిక్, ముచ్చోనిపల్లి సర్పంచ్‌గోవింద్, పంచాయతీ కా ర్యదర్శికృష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు గురన్న, సుదర్శన్, వీరేశ్ పాల్గొన్నారు...

మిని రైస్ మిల్ ప్రారంభం

నవతెలంగాణ-గట్టు

మండలం పరిధిలోని ఇందువాసిలో మంగళవారం నూతన శివారెడ్డి అయ్యమ్మ మినిరైస్ మిల్లును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్‌చేసి ప్రారంభించారు. రైస్‌మిల్ యజమాని ఎమ్మెల్యేకి శాల్వా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, రామకృష్ణ రెడ్డి, సర్పంచ్ జీవమ్మ ఎంపీటీసీ బుచ్చమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్‌గౌడ్, కో-ఆప్షన్ వాహబ్, సర్పంచులు సద్రిక్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

చండీ యాగంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ -ధరూరు

జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన శ్రీ నవచండీ మహాయాగంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ మంగళవారం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు ఆయనకు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి వేదపండితులు చైర్మన్‌కు పూల మాల శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడ్, కౌన్సిలర్ నాగరాజు, తాగ్యరాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడి ఎన్నిక

నవ తెలంగాణ -వెల్దండ

మండల టీఎస్ యూటీఎఫ్ నూతన మండల అధ్యక్షుడిగా నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా రవి నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం జిల్లా అధ్యక్షుడు కృష్ణ అధ్వర్యంలో నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. మండల కోశాధికారిగా వెంకటయ్య, ఉపాధ్యక్షురాలుగా అలివేలు, వెంకటేశ్వర్లు,తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

బీసీలకు రిజర్వేషన్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ- కందనూలు

బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో బీసీలకు 52శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి ర్యాలీగావచ్చి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లికుమార్ మాట్లాడుతూ.. బీసీలను 70ఏం డ్లుగా పాలక ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. 7శాతం జనాభా ఉన్న బీసీలకు, కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్స్ కల్పించిందని, మరి బీసీలు ఏం పాపం చేశారని ప్రశ్నించ్చారు. బీసీలను ఈ దేశ పౌరులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదని ఆరోపించారు. ఇప్పుడు తెలం గాణలో బీఎస్పీ అలాంటి పోరాటాలు చేస్తున్నదని, వివిధ పార్టీల్లో పనిచ స్తున్న బీసీలంతా బీఎస్పీ వైపు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు మోత్కురినాగార్జున, కదిరేపాడు కృష్ణయ్య, పృథ్వీ రాజ్, నాయకులు కొయ్యలసైదులు, ప్రకాష్, కళ్యాణ్, ఆనంద్, పరుశరామ్, కొత్రబాలు, రాజ్, నాగేష్, వెంకటేష్‌తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త మార్కండేయ స్వామి జయంతి



నవతెలంగాణ -ధరూరు

పట్టణంలోని శ్రీ భక్తమార్కండేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామిజయంతి సందర్భంగా స్వామివారికి అభిషేకం అర్చనలు, పూజలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు నామా ల శ్రీకాంత్, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అక్కల రఘు పద్మశాలి పతాకావిష్కరణ చేశారు. అనంతరం స్వామివారి రథోత్సవ ఊరేగిం పు ను భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో భజన బృందంచే ఎంతో ఆనందోత్స వాల తో పట్టణ పద్మ శాలీలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్, జిల్లా పద్మశా లి యువజన సంఘం అధ్యక్షుడు తిరుమలత్యాగరాజు, కౌన్సిలర్ శ్రీమన్నా రా యణ, పద్మశాలిపట్టణ సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ -ధరూర్

మండలంలోని నెట్టెంపాడులో హజ్రత్ మహిబూబ్ శుభాని ఉర్సు ఉత్సవాల సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్, మండల అధ్యక్షుడు నెట్టెం పాడు గోవిందు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఊరేగింపు చేపట్టారు. దర్గా దగ్గర రంజిత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీ నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మునెప్ప, గ్రామ నాయకులు గుడిసె శివన్న రమేష్ మల్లేష్ నాగేష్ మాలింగప్ప మాబన్న, వెంకటన్న రంగస్వామి, మండల అధ్యక్షుడు విష్ణు, ఉపా ధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, తిమ్మప్ప, లక్ష్మన్న, గోపాల్, అంజి, భీమన్‌గౌడ్, దొడ్డన్న, అంజి పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన గద్వాల ఎమ్మెల్యే

ధరూర్: నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్షను కలెక్టర్ కార్యాలయంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి , పుష్పగుచ్చం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, గట్టు మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సాగునీరు అందిస్తాం: కేటీఆర్



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం జిల్లా కేంద్రంలో 196 కోట్ల నిధలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. 62.10 కోట్ల భయంతో సింగారం చౌరస్తా సమీపంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం, రు.38.50 కోట్ల వ్యయంతో ఎస్పీ కార్యాలయ భవనం, అప్పక్‌పల్లి నుండి కోయిలకొండ వరకు రు.56 కోట్ల వ్యయంతో రెండు వరసల రోడ్డు ఒక కోటి వ్యయంతో సేవలల్ భవనం ఒక కోటి రూపాయలతో రజకులకు సకల సౌకర్యాలతో కూడిన ధోబి గాట్ రు.1.75 కోట్ల వ్యయంతో ధన్వాడ తాసిల్దార్ కాంప్లెక్స్ రు.7.00 ఓట్ల వ్యయంతో మరికల్ ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్, రు.2.90 కోట్లతో పేట రూరల్ పోలీస్ స్టేషన్, రు.2.90 కోట్ల భయంతో ధన్వాడ పోలీస్ స్టేషన్ బిల్డింగ్ మొత్తం తొమ్మిది శిలాఫలకాలకు శంకుస్థాపనలు చేశారు. పేట మున్సిపాలిటీలో రు.8.65 కోట్లతో నూతనంగా నిర్మించిన వేజ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ 47 లక్షలతో నిర్మించిన సఖి కేంద్రం 4కోట్ల వ్యయంతో ట్యాంక్బండ్ కొండరెడ్డిపల్లి చెరువు రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించిన సీనియర్ సిటిజన్ పార్కును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సాయంత్రం మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్ని అవరోధాలు వచ్చినను పాలమూరు రంగారెడ్డి తిరుపతిల పథకం పూర్తిచేసి పేటా జిల్లాకు సాగునీరు కచ్చితంగా అందిస్తామని అన్నారు. పేట శాసనసభ్యులు ఎస్ఆర్ రెడ్డి పట్టుబట్టి నారాయణపేట జిల్లాకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించుకున్నారని ప్రశంసించారు. ధన్వాడ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల పేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళా శాల మంజూరు అయ్యాయన్నారు. మలయానికి రూ. 10 కోట్లు ఈద్గాకు రెండు కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా మరి కెల్లో సమీకృత మండలాభివృద్ధి కార్యాలయ కాంప్లెక్స్‌కు రూ. ఏడు కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 11 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని తెలిపారు. ప్రగతి నివేదన సభకు అధ్యక్షత వహించిన పేట శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి అంతకుముందు మాట్లాడుతూ పేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నట్లు తెలిపారు. సిరిసిల్లలో సైతం లేని విధంగా అన్ని హంగులతో ఆధునిక కూరగాయలు మాంసాహార మార్కెట్ ను నారాయణపేట జిల్లాలో ప్రారంభోత్సవం చేసుకున్నామని తెలిపారు. కోయిలకొండ రామప్ప కొండలో రామాలయ నిర్మాణానికి 10 కోట్లు రాష్ట్ర మంత్రిని అడిగితే వెంటనే మంజూరు చేశారని తెలిపారు. జిల్లా ప్రజలకు సిద్ధమైన తాగునీరు అందిస్తున్నట్టు వెల్లడించారు. రు.27 కోట్లతో వాటర్ ట్యాంకులు నిర్మించినట్లు తెలిపారు. అనంతరం మహిళా సమాఖ్యలకు 1.55 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును మంత్రి చేతుల మీదుగా మీదుగా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ కే వనజ ఆంజనేయులు గౌడ్, పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం అబ్రహం, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత ,పేట మున్సిపల్ చైర్పర్సన్ జి .అనసూయ, వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ సాగర్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జిల్లా నుండి వివిధ మండలాల గ్రామ ప్రజలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



నవతెలంగాణ- అలంపూర్

పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా సీఈవో ముషాహిదాబేగమ్, మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, జిల్లా డీఆర్పీ కోఆర్డినేటర్ హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆడపిల్ల క్షేమం కోసం బేటి బచావో, బేటి పడావో సుకన్య సమృద్ధియోజన, ఉచిత బస్సు రవాణా సౌకర్యం, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలతో పాటు, బాలికలు చదువుకునేందుకు గురుకుల పాఠశాలలు, బాలికల రక్షణ కోసం షీటీమ్ వంటి విభాగాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీహరి, ఎంఈఓ అశోక్ కుమార్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్, ఎస్ఓ ఫర్హానాఐసీడీఎస్ సూపర్ వైజర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీపై మంత్రి కేటీఆర్ స్పందించాలి



నవ తెలంగాణ- మరికల్

మండలంలోని మంగళవారం నారాయణపేట జిల్లాకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తున్నటువంటి కేటీఆర్ చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీపై స్పందించాలని ఎక్లాస్పూర్ గ్రామ రైతు మండలి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు మండల నాయకులు మల్లేష్ మాట్లాడుతూ చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీతో భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడం లేదన్నారు. నారాయణపేట్ జిల్లాకు వస్తున్న మంత్రి కేటీఆర్ ఈ కంపెనీపై తమ విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రస్తుతం కంపెనీపై ఎలాంటి విధానాలను ప్రకటించకపోవడంపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని 32 గ్రామాల ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తు న్నారు. ఈ కార్యక్ర మంలో చిత్తనూరు యువకుమండలి సభ్యులు మురళ, వర్ధన్ రెడ్డి, రామచంద్ర్రయ్య, మల్లేశు ,చిన్న మల్లేశు, తిరుపతయ్య, రాములమ్మ, పద్మ మ్మ, లక్ష్మమ్మ, తిరుప తమ్మ, మల్లమ్మ, మహమ్మద్ బి, నాగమ్మ, మణెమ్మ, రామలింగప్ప, చంద్రప్ప, కల్వాల శీను, కుమ్మరి చెన్నయ్య, హనుమంతు, చిన్న రాములు, లింగమయ్య, మ హేష్, బాలకృష్ణ ,సురేష్, వెంకటన్న, రాజ మల్లప్ప, తిరుపతమ్మ, నింగప్ప, కుమ్మరి రాములు, నింగప్ప, కురుమప్ప, తదితరులు దాదాపు 50 మందికి పైగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆముదం పంటలపై అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని గొరిట చేగుంటలో ఉన్న రైతులకు ఆముదము పంటలపై మంగళవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం వారు భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం వారి సహకారంతో ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం భాగంగా ఆముదం పంటపై అవగాహన కల్పించి రైతులకు ఆముదం ఐసిహెచ్ 66 విత్తనం పంపిణీ చేశారు. దీనిలో భాగంగా గొరిటలో గోపాల్‌రెడ్డి అనే రైతు పొలంలో రెండున్నర ఎకరాలు ఆముదం పంటను బిందు సేద్య పద్ధతిలో సాగు చేశారు. ఈ బిందు సేద్య పద్ధతి ఆముదం సాగు రైతులకు చేరవేయడానికి క్షేత్ర ప్రదర్శన నిర్వహించరు. ఈ సందర్భంగా పరిశోధన సహసంచాలకులు డాక్టర్ ఎం గోవర్ధన్ పాల్గొని రైతులకు వ్యవసాయంలో లాభసాటిగా ఉండే వివిధ పంటలలో నూతన సాంకేతికతను వివరించారు. అలాగె డాక్టర్ ఎం సుజాత నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త నూనె గింజల పంటల ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ నలిని యాసంగి ఆముదం యాజమాన్య పద్ధతులు డాక్టర్ సదయ్య ఆముదం పంట నూతన రకాలు హైబ్రిల్ల గురించి శ్రీమతి మాధురి ఆముదం పంటలు చీడపీడల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ మండలంలో నేలలకు యాసంగి ఆముదం పంట అనువైనదని తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు ప్రోత్సహించారు. ఈ సమావేశంలో ఏవోలు సంతోష, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ -కందనూలు

సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడారు.. మార్కండేయ రిజర్వాయర్ పైలాన్ శుద్ధికి ఎమ్మెల్యే మర్రి జనా ర్దన్‌రెడ్డి వాడిన ఎంజీకేఎల్ఐ కాల్వలోని కృష్ణమ్మ నీళ్ల కాంగ్రెస్ తెచ్చిన వేనని అన్నా రు. బీఆర్ఎస్ ప్రజాభిమానం కోల్పోతున్నమనే పసలేని విమర్శలు చేస్తున్నారని ఎదేవా చేశారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో మర్రి జనార్దన్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలను గుర్తు చేసే విధంగా అన్ని హామీల కార్యక్రమాల వద్ద సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థం రవి రోహిణిలరెడ్డి, కోటయ్య, కౌన్సిలర్లు, సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మార్కండేయ రిజర్వాయర్ పైలాన్ శుద్ధికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి వాడిన ఎంజీకేఎల్ఐ కాల్వలోని కృష్ణమ్మ నీళ్ల కాంగ్రెస్ తెచ్చిన వేనని జిల్లా కాంగ్రెస్ యవజన అధ్యక్షుడు కొడిదల రాము అన్నారు. మండలంలోని నేతాజీ యూత్ భవనంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. దళిత గిరిజన నాయకులపై హత్యయత్నం చేసిన బీఆర్ఎస్ నాయకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారికి సంఘీభావంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభవిజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో దడమొదలైందన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిద్దెరాములు, వాల్యానాయక్, నెల్లకంటి గోపాల్‌రెడ్డి, కత్తె ఈశ్వర్, మిద్దెసూరి, పాష, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

వైభవంగా ఎల్లమ్మ ఉత్సవాలు



నవతెలంగాణ -మరికల్

మండల పరిధిలోని తీలేరులో మంగళవారం ఎల్లమ్మ ఉత్సవాలు మరికల్ గ్రామ మాదాసి/ మాదారి కురువల ఉమ్మడి గోత్రాల, ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి తీలేర్ సర్పంచ్ రేవతమ్మ కుమారుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారి వెండికి రీటం, వెండిపాదాలు అమ్మవారి అలంకరించి, అనంతరం అభిషేకం, కుంకుమార్చన, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాసి/ మాదారి కుర్వ రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్, గోడు లక్ష్మయ్య, గౌడప్ప వాళ్ల రాములు, దండుపెద్ద నరసప్ప, శ్రీనివాసులు, మల్లేష్, కస్సె మహేష్ , లంబడి శీను, మల్లయ్య, దండుఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన 30మంది యువకులు

నవతెలంగాణ- కొల్లాపూర్

మండలంలోని కుడికిల్ల గ్రామానికి చెందిన యువత 30మంది ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రజా సంక్షేమంకోసం, సీఎంకేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు, బీఆర్ఎస్‌వైపు పరుగులు పెడుతున్నారన్నారు. అన్నివర్గాల ప్రజలకు బీఆర్ఎస్‌తోనే న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషిచేసి గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్‌లో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో మరింత ముందుకు తీసుకుపోదామని తెలిపారు.

కేటీఆర్ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ -మరికల్

మరికల్ మండలం నుంచి మంగళవారం పేటజిల్లాకు కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు వస్తున్న కేటీఆర్ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు మరికల్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు లంబడి తిరు పతయ్య, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాజమూరు కొండారెడ్డి, ఎంపీటీసీ సుజాత శ్రీనివాసులు, మహిళా కార్యకర్తలు, ఎంపీటీసీ సీమగోపాల్, కో-ఆర్డినేట్ మెంబర్ మైనార్టీ సభ్యులు, బీఆర్ఎస్‌యూత్ నాయకులు రాజేష్, ముదిరాజ్ సంఘం మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు కే నారాయణ, పెంటమీద నర్సింహులు, బొంబాయి కొండప్ప, పోలేమోని కురుమన్న, మడ్డి రాజు, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, కార్యకర్తలు మహిళలు బయలుదేరి వెళ్లారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ- కందనూలు

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగ ళవారం విద్యార్థులకు జాతీయ బాలిక దినోత్సవం విశిష్టతను, మహిళా సాధికారతపై అవగాహన కల్పించి అనంతరం విద్యార్థులకు వస్త్రాలు, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను వాసవీ క్లబ్ అంతర్జాతీయ సభ్యులు రాధాకృష్ణ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ కమిటీ సభ్యులు కంచర్లశ్యాం సుందర్, రమణ, పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్, యాదగిరి, శేఖర్ బాబు, సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-కందనూలు

పండిత పీఈటీ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 20మండలాల్లో ఉన్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పండిత పీఈటీలు మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న సహ ఉపాధ్యాయులందరూ మద్దతు తెలుపుతూ పండితులకు బాసటగా నిలు స్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమని జేఏసీ నాయకులు విజయకుమార్, శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశా రు. తక్షణమే పండిత పీఈటీలకు అప్‌గ్రేడ్ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత మూడు రోజుల నుంచి రాష్ట్ర జేఏసీ నాయకులు ఇచ్చి న పిలుపులో భాగంగా మంగళవారం వరకు కార్యక్రమంలో భాగంగా అన్ని కా ర్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పండిత పీఈటీ జేఏసీ నాయకులు శ్రీనివాసులు, శేఖర్, శేఖంబాబు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన సర్పంచ్



నవతెలంగాణ- ధరూరు

మండలంలోని బూరెడ్డిపల్లిలో రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ బండ్లజ్యోతి కంటివెలుగు శిబిరాన్ని సందర్శించారు. అవసరమైన వారికి కళ్లఅద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని తుమ్మలపల్లిలో మంగళవారం రెండో విడుత కంటివెలు గు కార్యక్రమాన్ని సర్పంచ్ చెన్నరాయుడుతో కలిసి ప్రారంభించారు. అనం తరం మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కంటికి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రతి ఒక్కరూ కంటికి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ఇక్కడ వచ్చే కంటి వెలుగు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్ర మం లో సెక్రటరీ స్వాతి, నర్సన్న, బజారి, నర్సింహులు, మద్దిలేటి నాగేంద్ర, వెంక టేష్ గౌడ్, తిమయ్య గౌడ్, కరెప్ప, కుర్వ బీరప్ప పాల్గొన్నారు.